RNI APTEL/26/A4265

# మీ తీర్పు

నిజం మా ధర్మం

ప్రజల పక్షమే మా స్వరం

తెలుగు జాతీయ వార పత్రిక

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి 01 | సంచిక 21 | సంపాదకుడు : పూలంబేటి రాఘవేంద్రకుమార్ | 16 అక్టోబర్ 2026 - 22 అక్టోబర్ 2026 | పేజీలు : 8 | వెల 5-00

## దుత్తలూరులో గుట్టుగా గంజాయి సాగు

- డ్రోన్ నిఘాతో వెలుగులోకి అక్రమ పంట..
- ఆపరేషన్ త్రిశూల్‌లో పోలీసుల మెరుపు దాడి...
- 6 మంది అరెస్ట్, ముగ్గురు పరారీ..

2



## కావలి నియోజకవర్గంలో నామినేషన్ల సందడి

### తొలి రోజే 22 ఎంపీటీసీ నామినేషన్లు..

### రాజకీయ పార్టీల్లో ఆసక్తికర పరిణామాలు



**కావలి (మీ తీర్పు):**
కావలి నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల రాజకీయ సందడి మొదలైంది. నాలుగు మండలాల పరిధిలో 4 జడ్పీటీసీ, 4 ఎంపీపీ, 47 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అధికారులు శ్రీకారం చుట్టారు. తొలి రోజే ఎంపీటీసీ అభ్యర్థిత్వానికి మొత్తం 22 మంది నామినేషన్లు దాఖలు చేయడంతో గ్రామీణ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. అధికార యంత్రాంగం నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయగా, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

### తొలి నామినేషన్‌తో ప్రారంభమైన రాజకీయ సందడి

కావలి మండల పరిషత్ కార్యాలయంలో తొలి నామినేషన్ దాఖలైంది. కావలి రూరల్ మండలం చెంచుగానిపాలెంకు చెందిన టీడీపీ అభ్యర్థి పోసిన ధనమ్మ, స్థానిక ఎమ్మెల్యే డీవీ,కృష్ణారెడ్డి ఆశీస్సులతో ఎంపీటీసీ స్థానానికి అధికారికంగా నామినేషన్ సమర్పించారు.

మరోవైపు చలంచర్ల ఎంపీటీసీ స్థానానికి గంటా మల్లికార్జునరావు స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. కావలి మండల పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. టీడీపీ రెబల్ అభ్యర్థిగా, తొలి స్వతంత్ర అభ్యర్థిగా ఆయన నామినేషన్ దాఖలు చేయడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ అభ్యర్థులకు పోటీగా స్వతంత్ర అభ్యర్థులు రంగంలోకి దిగడం ఎన్నికల సమీకరణాలపై ఆసక్తిని పెంచుతోంది.

### మండలాల వారీగా తొలి రోజు నామినేషన్లు

నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో తొలి రోజు మొత్తం 22 మంది ఎంపీటీసీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మండలాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి.

కావలి మండలం: మొత్తం 9 నామినేషన్లు దాఖలయ్యాయి. వైసీపీ నుంచి 4, టీడీపీ నుంచి 4, స్వతంత్ర అభ్యర్థిగా 1 నామినేషన్ నమోదైంది. ఇరు ప్రధాన పార్టీల మధ్య సమాన సంఖ్యలో నామినేషన్లు దాఖలు కావడం గమనార్హం.

బోగోలు మండలం: మొత్తం 2 నామినేషన్లు దాఖలయ్యాయి. టీడీపీ నుంచి 1, వైసీపీ నుంచి 1 నామినేషన్ నమోదైంది.

అల్లూరు మండలం: మొత్తం 9 నామినేషన్లు దాఖలయ్యాయి. టీడీపీ నుంచి 2, వైసీపీ నుంచి 7 నామినేషన్లు నమోదయ్యాయి. ఈ మండలంలో వైసీపీ అభ్యర్థుల నుంచి ఎక్కువ నామినేషన్లు దాఖలు కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

దగదర్తి మండలం: మొత్తం 2 నామినేషన్లు దాఖలయ్యాయి. వైసీపీ నుంచి 2 నామినేషన్లు నమోదుకాగా, టీడీపీ నుంచి ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు.

నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో గ్రామస్థాయిలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో మరిన్ని నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉండటంతో ప్రధాన పార్టీల నేతలు, ఆశావహులు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు.

### కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. ప్రజల్లో భరోసా కల్పించేందుకు పలు గ్రామాల్లో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా నియోజకవర్గంలోని పలువురు రౌడీషీటర్లను బైండోవర్ చేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మొత్తంగా తొలి రోజు నామినేషన్లతో కావలి నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల పోరు ఆసక్తికరంగా ప్రారంభమైంది. అభ్యర్థుల ఎంపిక, రెబల్ అభ్యర్థుల రంగప్రవేశం, మండలాల వారీగా పార్టీల బలాబలాలు రానున్న రోజుల్లో రాజకీయ చర్చలకు కేంద్రబిందువుగా మారనున్నాయి.



## 19 మున్సిపాలిటీల్లో ఎన్నికల ప్రక్రియపై ఎస్ఈసీ కీలక నిర్ణయం




**అమరావతి మీతీర్పు**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కీలక మలుపు తిరిగింది. రాష్ట్రంలోని మొత్తం 19 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలకు సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం (రాఎస) సంచలన నిర్ణయం తీసుకుంది. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వెలువరించిన ఉత్తర్వులకు కట్టుబడి ఈ ఆదేశాలు జారీ చేసినట్లు ఎన్నికల కమిషన్ వెల్లడించింది.

తాత్కాలికంగా నిలిచిన ప్రక్రియలుఈ నిర్ణయంతో ఆయా మున్సిపాలిటీ పరిధిలో సాగుతున్న నామినేషన్ల ఉపసంహరణ గడువు, తుది అభ్యర్థుల జాబితా ప్రకటనను ఎస్ఈసీ హోల్డ్‌లో పెట్టింది. న్యాయస్థానం జారీ చేసిన తుది కాపీలు, కోర్టు ఆదేశాల సారాంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తదుపరి కార్యాచరణను ప్రకటించనున్నట్లు కమిషన్ తెలిపింది.

సుప్రీంకోర్టు ఉత్తర్వుల నేపథ్యంఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో చోటుచేసుకున్న ఘటనలు, అభ్యర్థులకు తలెత్తిన అభ్యంతరాలు మరియు పలు ఫిర్యాదులపై సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లను విచారించిన న్యాయస్థానం కొన్ని కీలక సూచనలు చేసింది. న్యాయపరమైన రక్షణ, పారదర్శకతను దృష్టిలో ఉంచుకుని, ఈ అభ్యంతరాలను పరిశీలించేవరకు నిర్ణయాన్ని నిలిపివేయాలని పేర్కొంది.

తదుపరి కార్యాచరణపై తీవ్ర ఉత్కంఠ

సుప్రీంకోర్టు పూర్తి స్థాయి తీర్పు కాపీ అందిన అనంతరం, న్యాయ నిపుణులతో ఎస్ఈసీ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించనుంది. అభ్యంతరాలు, న్యాయపరమైన అంశాలు కొలిక్కి వచ్చిన తర్వాత ఆయా ప్రాంతాల్లో ఎన్నికల నిర్వహణపై ప్రకటన వెలువడే అవకాశం ఉంది.



మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# మీడియా ముసుగులో వసూళ్లకు అడ్డుకట్ట వేయాలి

- డిప్యూటీ తహసీల్దార్ ఆత్మహత్య ఘటనపై నిష్పాక్షిక విచారణకు విజ్ఞప్తి
- బాధ్యులుగా తేలిన రిపోర్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ ప్రభుత్వాన్ని కోరిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం



**అమరావతి :**
మీడియా పేరుతో అధికారులను, వ్యాపారులను బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మేడవరపు రంగనాయకులు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. పాల్వంచ డిప్యూటీ తహసీల్దార్ ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులుగా తేలిన రిపోర్టర్లపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతి, అక్రమాలను వెలికితీయాల్సిన మీడియా.. వాటిని ప్రోత్సహించే సాధనంగా మారడం బాధాకరమన్నారు. కొద్దిమంది అనైతిక చర్యలకు మొత్తం మీడియా వ్యవస్థను, నిజాయితీగా పనిచేసే జర్నలిస్టులను నిందించడం సరికాదని స్పష్టం చేశారు. మీడియా గుర్తింపును అడ్డుపెట్టుకుని బెదిరింపులు, వసూళ్లకు పాల్పడేవారిపై సంబంధిత యాజమాన్యాలు, అధికారులు దృష్టి సారించాలని సూచించారు. మీడియా రంగంలో వృత్తిపరమైన అర్హతలు, నైతిక విలువలు, జవాబుదారీతనం పెంపొందించేందుకు జర్నలిస్టు సంఘాలు, మీడియా యాజమాన్యాలు, ప్రభుత్వం కలిసి స్వయం నియంత్రణ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. ఇలాంటి చర్యలు కొనసాగితే మీడియాపై ప్రజల విశ్వసనీయత దెబ్బతింటుందని హెచ్చరించారు.
"వసూళ్లకు వేదిక కాదు మీడియా.. విలువలకు నిలయం కావాలి! ప్రజలను, బాధితులను ఆదుకోవడానికి ముందుకు రండి. బ్రతికించడానికి రండి.. బ్రతుకుదెరువుకు మీడియాను అడ్డుపెట్టుకోవద్దు" అని మేడవరపు రంగనాయకులు హితవు పలికారు.

# బోగోలు మండలంలో వైకాపాకు షాక్.. టీడీపీలోకి వలసలు!

- కీలక నేత సోదరుడు సహా పలువురు టీడీపీ తీర్థం
- ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి సమక్షంలో పార్టీలో చేరికలు



వైకాపా ముఖ్య నాయకులు తెదేపాలో చేరుతున్న నాయకులు

**కావలి ( మీ తీర్పు):** బోగోలు మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. వైకాపాకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషితో పాటు, స్థానిక ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల పట్ల ఆకర్షితులై టీడీపీలో చేరుతున్నట్లు వారు వెల్లడించారు.
బోగోలు మండలానికి చెందిన వైకాపా కీలక నేత కర్తం సురేందర్‌రెడ్డి సోదరుడు కర్తం శ్రీనివాసులురెడ్డి వైకాపాకు గుడ్‌బై చెప్పి టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి సమక్షంలో ఆయన టీడీపీ కండువా కప్పుకున్నారు. అదేవిధంగా కప్పరాలతిప్ప గ్రామానికి చెందిన మరో 24 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. నాగులవరం గ్రామ మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ ఆకుల డేవిడ్ పాల్‌తో పాటు పలువురు నాయకులు సైతం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అరవపాలెం గ్రామానికి చెందిన వైకాపా వార్డు సభ్యులు, మరికొంతమంది కార్యకర్తలు కూడా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషిని, ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ప్రత్యక్షంగా గమనించి టీడీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్న నాయకత్వంతో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. బోగోలు మండలంలోని వివిధ గ్రామాల నుంచి నాయకులు, కుటుంబాలు, కార్యకర్తలు టీడీపీలో చేరడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది.

# రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

## వలస సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర అధ్యక్షుడు బాలల హక్కుల ప్రజా వేదిక

**పెద్దపల్లి, మదర్ న్యూస్ ప్రతి నిధి :**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ విలేకరులకు ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 14 బాలల దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 14 సంవత్సరాల వయసుగల విద్యార్థులకు 34 రంగాలలో ప్రతిభ కలిగిన వారికి రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులు ప్రధానం హైదరాబాదులో ఏర్పాటు చేస్తున్నట్టు విద్యార్థులు దాగి ఉన్న సృజలాత్మ శక్తిని వెలికి తీసేందుకు రాష్ట్రస్థాయిలో బాలమిత్ర అవార్డులు ఇవ్వనున్నట్టు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ తెలిపారు.

# నివాస ప్రాంతంలో బంగారం తయారీ వ్యాపారమా..?

- ప్రజల ప్రాణాలకు ముప్పు
- ఉందంటూ న్యాయవాది ఆవేదన
- ఫిర్యాదులు చేసినా స్పందించరా?
- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు..
- కమిషనర్ చర్యలు తీసుకునేదెప్పుడు?

ప్రజల ఆరోగ్యం, భద్రతకు భరోసా కల్పించాల్సిన అధికారులు ఫిర్యాదులపై స్పందించకపోతే సామాన్యులకు దిక్కెవరు? నివాస ప్రాంతంలో అనుమతులు లేకుండా బంగారం కరిగించి, బిస్కెట్లుగా తయారు చేస్తున్నారంటూ ఓ న్యాయవాది ఆవేదన వ్యక్తం చేయడం కావలి పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పరిష్కారం లభించలేదని ఆయన ఆరోపించడం మున్సిపల్ అధికారుల పనితీరుపై బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు..




సమస్యను వివరిస్తున్న వెంకట సురేష్ బాబు

**కావలి (మీతీర్పు) :**
కావలి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం సమీపంలో నివాసం ఉంటున్న న్యాయవాది పోలిశెట్టి వెంకట సురేష్ బాబు గురువారం స్థానిక జర్నలిస్టు క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తన ఆవేదనను వ్యక్తం చేశారు. తమ నివాసం పక్కనే నిక్కం సందీప్ అనే వ్యక్తి ఇల్లు నిర్మించుకొని, అందులో ఎలాంటి అనుమతులు లేకుండా బంగారాన్ని కరిగించి, స్వదేశీ, విదేశీ ముద్రలతో బంగారు బిస్కెట్లుగా తయారు చేస్తూ అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు.
బంగారం కరిగించేందుకు ఉపయోగిస్తున్న రసాయన పదార్థాల నుంచి వెలువడుతున్న వాయువుల కారణంగా తమ ఆరోగ్యం దెబ్బతింటోందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. నివాస గృహాల మధ్య ఇలాంటి కార్యకలాపాలు నిర్వహిస్తే చుట్టుపక్కల కుటుంబాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.
ఈ సమస్యపై తొలుత కావలి పురపాలక సంఘం కార్యాలయంలోని గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. అయినప్పటికీ రోజుల తరబడి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆర్డీవోను ఆశ్రయించినట్లు వివరించారు. ఆర్డీవో వచ్చి పరిశీలించి, రసాయనాలతో కూడిన వ్యాపారాన్ని నివాస ప్రాంతాల్లో కాకుండా అవసరమైన అనుమతులు పొంది పారిశ్రామిక ప్రాంతాల్లో నిర్వహించాలని హెచ్చరించినట్లు పేర్కొన్నారు.
అయితే, ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని సురేష్ బాబు ఆరోపించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు అందినప్పుడు వాటి తీవ్రతను అంచనా వేసి, నిబంధనల ప్రకారం విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై లేదా? సమస్య పరిష్కారం కాకపోతే బాధితులు ఎవరిని ఆశ్రయించాలని ఆయన ప్రశ్నించారు.
తమ ప్రాణాలకు ఏదైనా హాని జరిగితే అందుకు సంబంధిత వ్యాపార నిర్వాహకులతో పాటు, తన ఫిర్యాదులపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించిన పురపాలక శాఖ అధికారులదే బాధ్యత అని హెచ్చరించారు.
ప్రజల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన ఫిర్యాదులపై అధికారులు మౌనం వహించడం సమంజసమేనా? నివాస ప్రాంతంలో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కార్యకలాపాలపై మున్సిపల్ అధికారులు తక్షణమే విచారణ జరిపి, అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అన్నది నిర్ధారించాలి. నిబంధనల ఉల్లంఘనలు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ఫిర్యాదుదారుడికి స్పష్టమైన సమాధానం ఇవ్వాలి. ప్రజల భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# దుత్తలూరులో గుట్టుగా గంజాయి సాగు

- డ్రోన్ నిఘాతో వెలుగులోకి అక్రమ పంట..
- ఆపరేషన్ త్రిశూల్‌లో పోలీసుల మెరుపు దాడి...
- 6 మంది అరెస్ట్, ముగ్గురు పరారీ..

గంజాయి సాగు ద్వారా తక్కువ సమయంలో అధిక ఆదాయం సంపాదించవచ్చనే ఆశ వ్యక్తులను నేరాల వైపు నడిపించవచ్చు. అయితే, ఇలాంటి అక్రమ వ్యాపారాల వల్ల కలిగే నష్టాలు వ్యక్తులకే పరిమితం కావు. మాదకద్రవ్యాల వినియోగం యువత జీవితాలను, కుటుంబాల ప్రశాంతతను, సమాజ భవిష్యత్తును దెబ్బతీసే ప్రమాదం ఉంది. అప్పుల సమస్యలకు అక్రమ మార్గాలు పరిష్కారం కావని, చట్టబద్ధమైన ఉపాధి మార్గాలే శాశ్వత భరోసానిస్తాయని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది..



గంజాయి సాగును పరిశీలిస్తున్న ఎస్పీ



గంజాయి సాగును తగలబెడుతున్న ఎస్పీ

ఉదయగిరి (మీ తీర్పు): ఆర్థిక ఇబ్బందులు, అప్పుల ఒత్తిళ్లు కొందరిని అక్రమ మార్గాల వైపు మళ్లిస్తున్నాయనే దానికి దుత్తలూరులో వెలుగుచూసిన గంజాయి సాగు ఉదంతం నిదర్శనంగా నిలుస్తోంది.
చట్టబద్ధమైన జీవనోపాధి మార్గాలను ఎంచుకోవాల్సిన కొందరు, అధిక ఆదాయం వస్తుందనే ఆశతో మాదకద్రవ్యాల సాగుకు పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. యువత భవిష్యత్తును, సమాజ ఆరోగ్యాన్ని దెబ్బతీసే గంజాయి అక్రమ సాగుపై పోలీసులు ఉక్కుపాదం మోపారు.
ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా నెల్లూరు జిల్లా దుత్తలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 565 సమీపంలో సాగుతున్న గంజాయి పంటను పోలీసులు గుర్తించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి అందిన సమాచారంతో గురువారం సాయంత్రం డ్రోన్ సాయంతో దుత్తలూరు--నందివాడ ప్రాంతాల మధ్య తనిఖీలు చేపట్టి అక్రమ సాగును వెలుగులోకి తెచ్చారు. శుక్రవారం ఉదయం జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల సంఘటనా స్థలాన్ని పరిశీలించి గంజాయి పంటను ధ్వంసం చేశారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలిపిన సమాచారం మేరకు
సర్వే నంబరు 1582లోని 9.5 ఎకరాల భూమిలో ఏడు ఎకరాల్లో పశువుల మేత సాగు చేస్తూ, మిగిలిన ప్రాంతంలో గంజాయి పంటను పెంచుతున్నట్లు గుర్తించారు. మొత్తం 1,731 గంజాయి మొక్కలకు డ్రిప్ విధానంలో నీటిని అందిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. సుమారు రెండున్నరేళ్లుగా ఈ అక్రమ సాగు, విక్రయాలు కొనసాగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. పంట చేతికి వస్తే దాదాపు కోటి రూపాయల ఆదాయం వస్తుందని నిందితులు పేర్కొన్నట్లు తెలిపారు.

### అప్పులే కారణమంటున్న ప్రధాన నిందితుడు

ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉప్పలపాటి సుబ్బారెడ్డిని పోలీసులు గుర్తించినట్లు సమాచారం. డ్రైవర్‌గా, కాంట్రాక్టర్‌గా, వ్యాపారిగా పనిచేసిన ఆయన అప్పుల కారణంగా గంజాయి అక్రమ వ్యాపారం వైపు మళ్లినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి విత్తనాలు తీసుకొచ్చి సాగు చేసినట్లు నిందితుడు విచారణలో వెల్లడించినట్లు పేర్కొన్నారు.
ఈ వ్యవహారానికి గుంటూరు జిల్లాకు చెందిన పవన్‌రెడ్డి ఆర్థిక సాయం అందించినట్లు, చిత్తూరు జిల్లా పుంగనూరుకు చెందిన శ్రీకాంత్ గంజాయి కొనుగోలు కోసం ముందస్తుగా రూ.50 వేలు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం.

### ఆరుగురి అరెస్ట్.. ముగ్గురి కోసం గాలింపు

ఈ కేసులో మొత్తం తొమ్మిది మంది ప్రమేయం ఉన్నట్లు గుర్తించగా, ఆరుగురిని అరెస్టు చేసినట్లు, మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు తెలిసింది. పరారీలో ఉన్నవారు ఒడిశా రాష్ట్రానికి చెందినవారిగా పోలీసులు గుర్తించినట్లు సమాచారం. ఈ అక్రమ సాగు వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా? గంజాయిని ఎక్కడికి తరలిస్తున్నారు? కొనుగోలుదారులు, ఆర్థిక సహకారం అందించినవారి నెట్‌వర్క్ ఎంత విస్తరించింది? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.
అక్రమ సాగును గుర్తించి ధ్వంసం చేయడంతోపాటు, దాని వెనుక ఉన్న ఆర్థిక వనరులు, సరఫరా మార్గాలు, కొనుగోలుదారుల వివరాలను పూర్తిస్థాయిలో వెలికితీయడం కీలకం. అప్పుల ఒత్తిడితో తప్పుదారి పట్టే పరిస్థితులు ఏర్పడకుండా ఉపాధి అవకాశాలు, ఆర్థిక అవగాహన పెంపొందించడం కూడా సమాజ బాధ్యత. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి పోలీసుల చర్యలతోపాటు ప్రజల సహకారం అవసరం ఎంతైనా ఉందని ఎస్పీ తెలిపారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యం: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్**

**శాంతిభద్రతల పరిరక్షణతోనే సమాజ అభివృద్ధి: కలెక్టర్ కుమార్ దీపక్**

రామగుండం :
పోలీసు అమరవీరుల త్యాగాలు దేశ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతలను పరిరక్షించడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వద్ద బుధవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుంచి ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 154 మంది పోలీసు అమరవీరుల పేర్లను అడిషనల్ డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్ చదివి వినిపించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, ఇతర పోలీసు

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## భక్తిశ్రద్ధలతో విజయదశమి వేడుకలు

**అమ్మవారికి విశేష పూజలు.. ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ**



దుర్గాదేవి అవతారంలో



మహిషాసుర మర్దిని



రాజరాజేశ్వరి అమ్మవారి అవతారంలో

**కావలి (మీతీర్పు ):** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో దసరా ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా సాగాయి. పండుగ సందర్భంగా ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకోగా, అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణాలు భక్తజన సందోహంతో కిటకిటలాడాయి. విజయదశమి సందర్భంగా పట్టణంలోని శ్రీ కలుగోళ శాంభవి దేవస్థానం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం, విష్ణాలయం, శ్రీ రుద్రపాద క్షేత్ర శివాలయం, వెంగళరావునగర్‌లోని మంగళగౌరీ సమేత సుందరేశ్వర స్వామి ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి విశేష అలంకరణలు, అభిషేకాలు, అర్చనలు జరిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. లోకకల్యాణం, కుటుంబ సౌఖ్యం, సుఖసంతోషాలు ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థించారు. పండుగను పురస్కరించుకొని ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తితో పాటు సేవాభావాన్ని చాటుతూ అన్నదానం చేపట్టడం పలువురిని ఆకట్టుకుంది. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. దేవీ నవరాత్రుల ముగింపు వేళ విజయదశమి పర్వదినం పట్టణంలో భక్తి, ఆధ్యాత్మికత, సంప్రదాయాల సమ్మేళనంగా నిలిచింది. అమ్మవారి కృపతో సకల శుభాలు కలగాలని భక్తులు ఆకాంక్షించారు.

## టీడీపీలోకి రియల్ ఎస్టేట్ అధినేత బ్రహ్మానందరెడ్డి

**ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిక**

**జలదంకి మండల రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం**




తెదేపాలో చేరిన ఎస్ఎల్ఎన్ అధినేత బ్రహ్మానంద రెడ్డి, పలువురు నాయకులు.

**ఉదయగిరి (మీ తీర్పు):**
ఉదయగిరి నియోజకవర్గంలోని జలదంకి మండల రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. అన్నవరం గ్రామానికి చెందిన ఎస్ఎల్ఎన్ రియల్ ఎస్టేట్ అధినేత కొలకలపూడి బ్రహ్మానందరెడ్డి స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనతో పాటు జలదంకి మండలానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ రంగంలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న బ్రహ్మానందరెడ్డి టీడీపీలో చేరడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆయన చేరికతో జలదంకి మండలంలో పార్టీకి మరింత బలం చేకూరుతుందని నాయకులు భావిస్తున్నారు. పార్టీ అధిష్ఠానం ఎంపీపీ అభ్యర్థిని ప్రకటించిన నేపథ్యంలో మండల రాజకీయ పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ఈ సందర్భంగా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ.. తమ కుటుంబానికి రాజకీయ అనుభవం ఉందని, తమ కుటుంబం ఎప్పటి నుంచో తెలుగుదేశం పార్టీకి సేవ చేస్తోందని తెలిపారు. వ్యాపార రంగంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రస్తుత స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. పార్టీ విధివిధానాలు, అధిష్ఠానం సూచనలకు అనుగుణంగా నడుచుకుంటూ కుటుంబ గౌరవాన్ని కాపాడుకుంటానని చెప్పారు.

ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజాసేవలో నిరంతరం నిమగ్నమవుతానని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జలదంకి మండలానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మండల కన్వీనర్ మధురెడ్డి, ఒంటేరు జయచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మానందరెడ్డి చేరికతో జలదంకి మండలంలో టీడీపీ రాజకీయ సమీకరణాలు ఏ విధంగా మారుతాయన్నది స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.



# ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో నిబంధనలను పక్కాగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.ఎస్. వెంకటేశ్వర్
- నామినేషన్ల స్వీకరణ, పరిశీలనలో అప్రమత్తంగా వ్యవహరించాలి
- జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు




**తిరుపతి (మీతీర్పు):**
స్థానిక సంస్థల ఎన్నికలు--2026లో భాగంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు (RO), సహాయ రిటర్నింగ్ అధికారులు (ARO) ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి, విధులను బాధ్యతాయుతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సూచించారు.
సోమవారం తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు,జిల్లా జెడ్పీ సీఈఓ శోభన్ బాబు లతో కలసి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనల పుస్తకాన్ని పూర్తిగా, శ్రద్ధగా చదివి, అందులోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, తిరస్కరణ వంటి అంశాల్లో నిబంధనలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి సందేహాలు తలెత్తినా ఉన్నతాధికారులను సంప్రదించి స్పష్టత పొందాలని, నిబంధనలపై అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకోరాదని సూచించారు. తమ పరిధిలో శాంతిభద్రతల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణతో పాటు ఎన్నికల ప్రక్రియలోని ముఖ్యమైన ఘట్టాలను నిబంధనల ప్రకారం వీడియో గ్రాఫీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలను నిర్దేశిత నిబంధనలు, గడువులకు అనుగుణంగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. నామినేషన్ పత్రాల స్వీకరణ, రిజర్వ్‌డ్ స్థానాల అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన, ఫారమ్-బి సమర్పణ, అఫిడవిట్లు, డిపాజిట్లు, ఓటరు అర్హతల పరిశీలనలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. నామినేషన్ కేంద్రంలో అభ్యర్థి, ప్రతిపాదకుడు, మరో వ్యక్తికి మాత్రమే అనుమతి ఉండే నిబంధనను పాటించాలని, రిజర్వ్‌డ్ స్థానాల అభ్యర్థుల కుల ధృవీకరణ పత్రాలు, డిక్లరేషన్లను నిబంధనల ప్రకారం పరిశీలించాలని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు ఫారమ్-బి ని నిర్దేశిత గడువులోపు సమర్పించేలా చూడాలని, నామినేషన్ల పరిశీలన రోజున సాయంత్రం 5 గంటలలోపు సమర్పణకు సంబంధించిన నిబంధనలను అనుసరించాలని సూచించారు.
నామినేషన్ పత్రాలపై వరుస సంఖ్య, తేదీ, సమయం నమోదు చేసి రసీదు ఇవ్వాలని, అనుబంధ పత్రాలను చెక్‌లిస్ట్‌తో పరిశీలించి రికార్డులను క్రమబద్ధంగా భద్రపరచాలని తెలిపారు. అఫిడవిట్లలో అన్ని వివరాలు నమోదు చేయించడం, క్రిమినల్ కేసులు, ఆస్తులు, అప్పుల వివరాలు పరిశీలించడం, నిర్దేశిత సెక్యూరిటీ డిపాజిట్ చెల్లింపును నిర్ధారించడం అవసరమన్నారు. అభ్యర్థి, ప్రతిపాదకుల ఓటరు అర్హతలను సంబంధిత ఎంపీటీసీ, జెడ్పీటీసీ నియోజకవర్గాల నిబంధనల ప్రకారం పరిశీలించాలని, చిన్నపాటి అక్షర లేదా ముద్రణ దోషాల కారణంగా నామినేషన్లను తిరస్కరించకుండా నిబంధనల మేరకు నిర్ణయం తీసుకోవాలని సూచించారు.



ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల విషయంలో పోటీ, ఉపసంహరణకు సంబంధించిన నిబంధనలను స్పష్టంగా పాటించాలని తెలిపారు.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిబంధనల అమలు, రికార్డుల నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూ అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, నామినేషన్ల స్వీకరణ నుంచి ఉపసంహరణ వరకు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.
ఈ శిక్షణా కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# బోగోలులో బీజేపీ నేత వైకాపాలో చేరిక.. స్థానిక ఎన్నికలపై వైసీపీ గురి!

**కూటమి పాలనపై అసంతృప్తితోనే వైకాపాలో చేరుతున్నాం: పలువురు నాయకులు**

**బోగోలు, దగదర్తి జడ్పీటీసీ అభ్యర్థులను ప్రకటించిన రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి**



మాజీ మంత్రి కాకాని, రామిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన బీసీ నాయకులు

**కావలి (మీతీర్పు):** స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలకు పదును పెడుతోంది. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు, ఇతర పార్టీల నాయకులను తమ వైపు ఆకర్షించేందుకు వైకాపా నాయకత్వం వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో బోగోలు మండలానికి చెందిన బీజేపీ జనరల్ సెక్రటరీ ఇర్ల వెంకటరమణయ్యతో పాటు పలువురు నాయకులు వైకాపాలో చేరారు. కావలి నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వారు పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పాలనలో తమ వెంట నడుస్తున్న ప్రజలకు ఆశించిన మేలు చేయలేకపోతున్నామని, తమకు ఎదురవుతున్న పరిస్థితుల నేపథ్యంలో కూటమిలో ఇమడలేక వైకాపాలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేసేందుకు వైకాపా వేదికగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. వైకాపా కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని వివిధ పంచాయతీలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీ పరిస్థితిని అంచనా వేస్తూ, ఎన్నికలకు సమాయత్తం అవుతున్నామని వెల్లడించారు. ఈ క్రమంలో బోగోలు మండల జడ్పీటీసీ అభ్యర్థిగా కర్తం సురేందర్‌రెడ్డిని, దగదర్తి మండల జడ్పీటీసీ అభ్యర్థిగా పైడి సిద్ధేశ్వరరావును ఎంపిక చేసినట్లు ప్రకటించారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**బీసీ నాయకుల చేరికతో రాజకీయ ప్రాధాన్యం**

బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షుడు అద్దంకి ప్రభాకర్‌తో పాటు బీసీ నాయకులు రాజశేఖర్, శ్రీను, కుమార్, శంకర్ తదితరులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైకాపా కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు వివిధ పార్టీల నాయకులు వైకాపాలో చేరడం నియోజకవర్గ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. గ్రామస్థాయిలో నాయకుల చేరికలతో పార్టీ బలాన్ని పెంచుకోవాలని వైకాపా భావిస్తుండగా, ఈ పరిణామాలు రానున్న ఎన్నికల సమీకరణాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## బతుకమ్మ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం

**-తంగేడు పూలతో పేర్చిన బతుకమ్మలకు ప్రత్యేక గుర్తింపు**



**వేలేరు :**
వేలేరు మండలం మళ్లీ కుదుర్ల గ్రామం లోని పదో వార్డు కుమ్మరిగూడెంలో బతు కమ్మ సంబరాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మహిళలు తంగే డు తదితర పూలతో అందంగా బతు కమ్మలను పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు. అందంగా పేర్చిన బతుకమ్మలను గ్రామ సర్పంచ్ జక్కుల మౌనిక పరిశీలించి, ఉత్తమంగా నిలిచిన బతుకమ్మల నిర్వాహకులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో మారుపాక వెంకటస్వామి గురుస్వామి కుటుంబానికి చెందిన లక్ష్మి మొదటి బహుమతి గెలుచుకోగా, రూ. 1,116 నగదు బహుమతిగా అందజేశారు. మూడపెల్లి బిక్షపతి కుటుంబానికి చెందిన ధనలక్ష్మి రెండో బహుమతి సాధించగా, రూ. 516 అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కత్తి దయాకర్, వార్డు సభ్యుడు మారుపాక రవి, షేక్ బట్టుకోటి పైసా, ప్రశాంత్, మూడపెల్లి సాంబయ్య, గ్రామ పెద్ద మారుపాక రాజు తదితరులు పాల్గొన్నారు. సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామంలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## దసరా కానుకగా పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలు

**-సొంత ఖర్చులతో 18 మంది సిబ్బందికి వస్త్రాల పంపిణీ**

**వేలేరు :**




దసరా పండుగను పురస్కరించుకుని వేలేరు గ్రామ ఉపసర్పంచ్ శ్రీకర్ తన ఉదారతను చాటుకున్నారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 18 మంది సిబ్బందికి తన సొంత ఖర్చులతో నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. సర్పంచ్ బిల్లా యాదగిరి సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సర్పంచ్ బిల్లా యాదగిరి మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామాభివృద్ధికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చేస్తున్న కృషిని అభినందించారు. పండుగ వేళ సిబ్బందికి నూతన వస్త్రాలను అందించి వారిలో ఆనందాన్ని నింపిన ఉపసర్పంచ్ శ్రీకర్‌ను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ, వార్డు సభ్యుడు లక్ష్మీనారాయణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. పండుగ సందర్భంగా సిబ్బందికి నూతన వస్త్రాలు అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**-మల్లికుదుర్ల సర్పంచ్ జక్కుల మౌనిక సంపత్ యాదవ్**





**వేలేరు :**
హనుమకొండ జిల్లా వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని గ్రామ సర్పంచ్ జక్కుల మౌనిక సంపత్ యాదవ్ ఆకాంక్షించారు. దసరా పండుగను పురస్కరించుకుని గ్రామపంచాయతీ పాలక వర్గం తరఫున శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి కంకణాలను గ్రామ ప్రజల కోసం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. శ్రీ భద్రకాళి అమ్మవారి కృపాకటాక్షాలతో గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖశాం తులు కలగాలని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో దసరా పండుగను జరు పుకోవాలని, పరస్పర సోదరభావంతో మెలుగుతూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.

## దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి



**-గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**వేలేరు :**
దసరా పండుగను పురస్కరించుకుని వేలేరు మండల ప్రజలందరికీ ఎస్సై శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు,ముఖ్యంగా యువత, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా పండు గను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిం చడం, మద్యం మత్తులో వాహనాలు నడ పడం, ఇతరులకు ఇబ్బందులు కలిగించేలా ప్రవర్తించడం వంటి చర్యలకు పాల్పడ కూడదని స్పష్టం చేశారు. గ్రామాల్లో వర్గ విభేదాలు, పాత కక్షలు, రాజకీయ విభేదాల కారణంగా గొడవలు తలెత్తకుండా ప్రతి

# క్రీడలు మానసికోల్లాసనికి దోహదం చేస్తాయి

- నాయబ్ తాహేసీల్దార్ మొహమ్మద్ జుబేర్
- క్రీడాల్లో గెలుపు ఓటములు సహజం మండల ఎంపీడీఓ శ్రీనివాస్
- గొట్టిగార్ పల్లి ప్రీమియర్ లీగ్. 5 విజేతగా చిరాగ్ పల్లి సిసి జట్టు





**జహీరాబాద్:**
క్రీడల్లో అంకితభావం, క్రమశిక్షణతో ఆడినవారు చివరికి విజేతలుగా నిలుస్తారని, గెలిచినవారు పొంగిపోకుండా, ఓడిన వారు క్రుంగిపోకుండా ముందుకు సాగి వచ్చే ఏడాది జరగబోయే టోర్నీకి సిద్ధం కావాలని మొగుడం పల్లి మండల నాయబ్ తహసీల్దార్ మొహమ్మద్ జుబేర్ అన్నారు. సోమవారం నాడు జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని గోడిగర్ పల్లి గ్రామంలో జిపిఎల్ సీజన్. 5 (2026) ముగింపును పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి ఆహ్వానం మేరకు మండల నాయబ్ తహేసీల్దార్ జుబేర్, ఎంపిడిఓ శ్రీనివాస్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఫైనల్ పోటిల్లో భాగంగా శేఖపూర్ తండా సిసి మరియు చిరాగ్ పల్లి సిసి జట్ల మధ్య జరిగిన పోరులో శేఖపూర్ తండా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోవడంతో మొదట బ్యాటింగ్ చేసిన చిరాగ్ పల్లి సిసి జట్టు నిర్ణిత 10 ఓవరాల్లో 6 వికెట్ల నష్టనికి 96 పరుగులు చెయ్యగ 97 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శేఖపూర్ సిసి 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టనికి 79 పరుగులే చెయ్యడంతో చిరాగ్ పల్లి 17 పరుగుల తేడాతో విజయం సాధించి గొట్టిగార్ పల్లి ప్రీమియర్ లీగ్. 5 విజేతగా నిలిచి రెండవసారి విజేతగా నిలిచి 80 వెయ్యిల నగదుతో పాటు ట్రాఫిని కైవసం చేసుకోగ, రన్నరప్ గా నిలిచినా శేఖపూర్ సిసి 40 వెయ్యిల నగదుతో పాటు ట్రాఫిని నాయబ్ తహసీల్దార్ జుబేర్, ఎంపిడిఓ శ్రీనివాస్ ల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక కాలం యువతరం సెల్ ఫోన్ ల బాట పట్టడం ఆందోళన కరమని, ప్రతి గ్రామాల్లో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం వల్ల మనం యువతకు సన్మార్గంలో నడిపే వారం అవుతామని, ప్రతి గ్రామంలో సర్పంచులు చొరవ తీసుకొని ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించాలని కోరారు. అదే విధంగా క్రీడల్లో క్రమశిక్షణ అనేది చాలా కీలకమని పట్టుదల క్రమశిక్షణ ప్రదర్శించిన జట్టు అంతిమంగా విజయం సాధిస్తుందని అన్నారు. టోర్నిలో 3 వ, 4 వ స్థానాల్లో నిలిచినా జట్లకు 10 వెయ్యిల చొప్పున నగదు ప్రైజ్ మనిని సునీల్ శెట్టి, సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి, ఉప సర్పంచ్ పాండు, లు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి, ఖాన్ జమాల్ పుర్ సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి, సీనియర్ నాయకులు, లియాఫీ సంఘం జహిరాబాద్-నారాయణ్ ఖేడ్ అధ్యక్షులు ఈ విఠల్ గౌడ్, డీలర్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ పండు, మాజీ సర్పంచ్ జయరాజ్, మాజీ ఎంపిటిసి బిచప్ప, వార్డు సభ్యులు టి సిద్దయ్య, నిర్వాహకులు నర్సింలు, సునీల్, నరేష్, నాథన్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మమే ప్రపంచ మానవాళికి శిరోధార్యం

-యువతలో దైవభక్తి, దేశభక్తి ఉండాలి
-విశ్వగురు'గా భారత్.. యువతతోనే సాధ్యం
-ఘనంగా ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం.. దేశ ప్రజానీకానికి శుభాకాంక్షలు
-హాజరైన సేవక్స్,ఉప్పల్‌నగర్ కార్యకారిణి,సూర్యానగర్,విజయపురి కాలనీ,లక్ష్మారెడ్డి బస్తీ ప్రముఖులు







**హైద్రాబాద్ :**
సనాతన ధర్మమే ప్రపంచ మానవాళికి శిరోధార్యం.. దైవభక్తి, దేశభక్తితో భారత్‌ను 'విశ్వగురు'గా నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్.. యువతతోనే సాధ్యం అని స్పష్టం చేసింది. దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తున్న యువతలో ఉండే అపారమైన నమ్మకమే దేశాన్ని ప్రపంచ పటంలో అగ్ర స్థానంలో నిలుపుతుందని అభిప్రాయ పడింది. ఈ విజయదశమితో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 102 వసంతాలను పూర్తి చేసుకొంది. ఇందులో బాగంగా విజయదశమి ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆర్ఎస్ఎస్ ఉప్పల్ నగర్, ఉప్పల్ భాగ్ ఆధ్వర్యంలో సూర్యానగర్ కమ్యూనిటీ హాల్‌లో అత్యంత ఘనంగా విజయదశమి ఉత్సవము నిర్వహించారు. ఈ ఉత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోడికంటి శ్రీనివాస్ ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, సనాతన ధర్మ ప్రచారకులు, ముఖ్య వక్తగా డాక్టర్ కుమారస్వామి గుళ్లపల్లి హజరయ్యారు. ఈ సందర్భంగా కోడికంటి శ్రీనివాస్ మాట్లాడుతూ... మహిషాసురుడిపై దుర్గాదేవి సాధించిన విజయానికి ప్రతీకవిజయదశమి అని, దేశం ప్రస్తుత కాలంలోని పరిస్థితులలో విజయదశమితో పాటు హైంధవ పండుగలన్ని చరిత్రతో పాటు హింధుత్వ విశిష్టత, సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తాయన్నారు. దైవ భక్తి, దేశ భక్తి ఉన్న యువతలో తల్లిదండ్రులు, అక్క చెల్లెళ్లు, కూతుళ్ల పట్ల అపారమైన ప్రేమ కలిగి ఉంటారని చెప్పారు. వారు అటు దేశాన్ని, ఇటు సంఘం పట్ల నిత్యం సేవకులుగా ఉంటారన్నారు. నేడు జరుపుకొంటున్న విజయదశమి ఉత్సవమునకు ఎంతో విశిష్టత ఉందన్నారు. సెక్యూలర్ పేరుతో 'విశ్వగురు'గా ఎదుగుతున్న భారత్ పట్ల నేడు కొందరు విషం చిమ్ముతున్న తీరును వారు ఎండగట్టారు. దేశం.. ప్రస్తుత కాలంలోని పరిస్థితులలో యువత, పౌరులు ఆర్ఎస్ఎస్‌తో కలిసి దేశ నిర్మాణంలో పాలుపంచుకోవాలని, దేశాన్ని, ధర్మాన్ని ఆర్ఎస్ఎస్ మాత్రమే కాపాడగలదని విశ్వసించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా డాక్టర్ కుమారస్వామి గుళ్లపల్లి మాట్లాడుతూ... విజయదశమి అనగానే మనకు అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే అద్భుతమైన పండుగ గుర్తుకు వస్తుంది. విజయదశమి ప్రస్తావనలో దాగివున్న పౌరాణిక నేపధ్యంతో పాటు, సనాతన ధర్మం, లలితా సహస్రనామాలలో దాగివున్న శాస్త్ర విజ్ఞానం, భారతీయ జ్ఞాన పరంపర విజ్ఞానాన్ని నేడు యువతకు ఎలా అన్వయించాలో ఆయన తెలిపారు. ఇది కేవలం ఒక ఆచారం కాదు మానవాళికి నిత్యం ఆచరణీయమైన ఒక గొప్ప జీవన తత్వశాస్త్రం అందులో దాగివున్న పౌరాణిక నేపధ్యంతో పాటు, సనాతన ధర్మం, లలితా సహస్రనామాన్ని పఠించడం వల్ల నాడీ వ్యవస్థలో మార్పులు (న్యూరోలాజికల్ సిస్టం), మెదడు తరంగాలలో మార్పు (బ్రెయిన్ వేవ్ ఆల్టరేషన్) చోటు చేసుకుంటాయి. దీనివల్ల ఒత్తిడిని కలిగించే బీటా తరంగాలు (బీటా వేవ్స్) తగ్గి, కార్టెక్స్ అనే హార్మోన్ విడుదలయ్యి మనస్సు ప్రశాంతంగా, స్థిరంగా ఉంటుందని మరియు భారతీయ జ్ఞాన పరంపర అయినా వేద విజ్ఞానం కేవలం ఆధ్యాత్మిక విజ్ఞానమే కాకుండా వేదంలో సైన్స్ , ప్రకృతి, సంగీతం, శాస్త్ర విద్య మొదలగు విషయాలు దాగివున్న విషయాన్ని నేడు యువతకు ఎలా అన్వయించాలో తెలిపారు. అలాగే దేశ నిర్మాణంలో ఆర్ఎస్ఎస్ పాత్ర, భారతీయ తత్వము, ప్రపంచ మానవాళికి సనాతన ధర్మమే శిరోధార్యమని,దేశ యువత దైవభక్తితో పాటు దేశభక్తిని కలిగి ఉండటం అనివార్యమని, అప్పుడే (భారత్)దేశం 'విశ్వగురు' స్థానాన్ని అధిగమిస్తుందని ఉద్ఘాటించారు. అలాగే ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా సంఘం తీసుకున్న పంచ పరివర్తన అంశాలు పర్యావరణం, కుటుంబ వ్యవస్థ, స్వదేశీ, సామాజిక సామరస్యం, పౌర నియమాలు నేడు ప్రజాజీవితానికి అత్యంత అవసరమని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్-ఉప్పల్ నగర్ కార్యకారిణి, లక్ష్మారెడ్డి బస్తీ ప్రముఖులు, సూర్యానగర్, విజయపురి కాలనీ వాసులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**ఆర్ఎస్ఎస్ అవిర్భావం,విశిష్టత..**
అయితే, భారతదేశాన్ని తమ మాతృభూమిగా భావించే ప్రజల ప్రయోజనాలను పరిరక్షించటం తమ ఆశయంగా ఈ సంస్థ ఉద్ఘాటించింది. ఆర్ఎస్ఎస్ ఒకవైపు హిందూ జాతీయవాద భావనతో దేశ సమగ్రతకు కృషి చేస్తూనే.. మరోవైపు భారతదేశ సామాజిక, రాజకీయ, సాంస్కృతిక దిశను శాసించగల అత్యంత శక్తివంతమైన సంస్థగా నిలుస్తోందన్నారు. భారతీయ హిందూ సమాజాన్ని భారతీయ సంస్కృతిని, పౌర సమాజం యొక్క విలువలను సమర్థించే ఆదర్శాలను ప్రోత్సహిస్తు.. హిందూ సమాజాన్ని 'బలోపేతం చేయడానికి' హిందుత్వ భావజాలాన్ని వ్యాప్తి చేస్తుందని గుర్తు చేశారు. ఇక, దేశంలో ఎక్కడ భూకంపాలు, వరదలు లేదా ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా 'సేవా భారతి' ద్వారా ఆర్.ఎస్.ఎస్ స్వయంసేవకులు ముందుండి సహాయక చర్యలు చేపడతారన్నారు. మొదట ఒక ప్రముఖ హిందూ జాతీయవాద సంస్థగా ఎదిగిన ఆర్ఎస్ఎస్.. నేడు అనేక అనుబంధ సంస్థలకు దారి తీసింది. దాని సైద్ధాంతిక విశ్వాసాలను వ్యాప్తి చేయడానికి అనేక పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు, క్లబ్లను స్థాపించింది. అలా హిందూ జాతీయవాద ఉద్యమంలో ఆర్ఎస్ఎస్ చారిత్రాత్మకంగా ప్రధాన పాత్ర పోషించింది. నేటితో ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 102 ఏళ్లు పూర్తి చేసుకుని 2026 విజయదశమి వేడుకలను బస్తీలు, నగరాలు, తాలుకాలు, పట్టణాలలో సైతం ఘనంగా నిర్వహించింది. ఇక, ఆర్ఎస్ఎస్, దీని అనుభంధ సంస్థలన్నింటినీ కలిపి సంఘ్ పరివార్ అని పిలుస్తారు. భారతీయ మజ్దూర్ సంఘ్, భారతీయ కిసాన్ సంఘ్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, వనవాసి కళ్యాణ ఆశ్రమం, స్వదేశీ జాగరణ మంచ్, ప్రజ్ఞా ప్రవాహ్, ఇతిహాస సంకలన సమితి, విద్యా భారతి, సంస్కార భారతి, సంస్కృత భారతి, అధివక్తా పరిషత్, పూర్వ సైనిక పరిషత్, భారతీయ జనతా పార్టీ, విశ్వ హిందూ పరిషత్, రాష్ట్ర సేవికా సమితి వీటిలో ముఖ్యమైనవి. ఆర్ఎస్ఎస్ తోపాటు ఈ సంస్థలన్నింటికి చాలా పెద్ద సంఖ్యలో సభ్యులున్నారు.

## దసరా కానుకగా పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలు

**హుగ్గెల్లీ సర్పంచ్ పట్లోళ్ల విమల శ్రీనివాస్ రెడ్డి**



**జహీరాబాద్**
దసరా పండుగను పురస్కరించుకుని హుగ్గెల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ల విమల శ్రీనివాస్ రెడ్డి గ్రామ పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలను కానుకగా అందజేశారు. పండుగ వేళ సిబ్బందికి వస్త్రాలు పంపిణీ చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో వారి కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహిపాల్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు రెండు కౌంటింగ్ కేంద్రాలు



**ఒంగోలు :**
ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ సెంటర్లను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి పి.రాజాబాబు నిర్ణయించారు. ఒంగోలు నగర శివారులోని పేస్, క్విజ్ ఇంజనీరింగ్ కాలేజీలలో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని కౌంటింగ్ కేంద్రాల విషయంలో నిర్ణయం తీసుకునే అధికారాన్ని జిల్లాల కలెక్టర్లకు ఇస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేయడంతో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజుతో కలిసి ఈ కాలేజీలను కలెక్టర్ సోమవారం సందర్శించారు. స్ట్రాంగ్ రూములను కూడా ఇక్కడే ఏర్పాటు చేస్తున్నారు. అన్ని మండలాలకు సంబంధించిన ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల బ్యాలెట్ బాక్స్ లను ఈ కాలేజీలలో భద్రపరుస్తారు. వీటికి సంబంధించిన కేటాయింపు, ఇతర ఏర్పాట్లపై దృష్టి సారించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జడ్పి సీఈవో చిరంజీవి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల్లో సత్తా చాటుతాం



**బాపట్ల- ఉదయ సారధి :**
స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని రాష్ట్ర పీసీసీ సెక్రెటరీ గంటా అంజిబాబు చెప్పారు. బాపట్ల జిల్లాలోని అన్ని సెగ్మెంట్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల బరిలో ఉన్నారని పేర్కొన్నారు. సోమవారం బాపట్లలో జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకుడు మోహన్ రావు చేతుల మీదుగా కాంగ్రెస్ నాయకులకు బి ఫారం పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ పేద ప్రజల మధ్య పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ప్రజలకు సుపరిపాలన అందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటి కాంగ్రెస్ కు పునర్వైభవం తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, సుధాకర్, దోనేపూడి దేవరాజ్, తాజుద్దీన్, చింత బాబురావు, కుమార్, రవి, రోశయ్య, శీలం సాగర్ తదితరులు పాల్గొన్నారు

## నామినేషన్ల ప్రక్రియకు భద్రత కట్టుదిట్టం




**పిట్టలవానిపాలెం** నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లపై చందోలు ఎంపీడీవో కార్యాలయాన్ని సోమవారం చందోలు ఎస్సై మాధవరావు సందర్శించారు. నామినేషన్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఈ సందర్శన చేపట్టారు.
నామినేషన్ల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తోందని ఆయన తెలిపారు.

# ఎన్నికలు సమర్ధంగా నిర్వహించాలి

**బాపట్ల :**
ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు సమర్థంగా నిర్వహించాలని జిల్లా పరిషత్ సీఈవో విజయలక్ష్మి తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రకటన విడుదల నేపథ్యంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలకు సోమవారం స్థానిక కలెక్టరేట్ లో శిక్షణ కార్యక్రమం జరిగింది. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆమె స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలు నిక్కచ్చిగా అమలు చేయాలన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం కల్పించాలని సూచించారు. ఓటర్లలో నమ్మకం కల్పించాలన్నారు. నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్వోలకు ఏదైనా సమాచారం వస్తే తగిన బృందాలకు తక్షణమే వాటిని చేరవేయాలన్నారు. ఆర్వో కార్యాలయాలను సంసిద్ధం చేసుకుని, సమర్థంగా విధులు నిర్వహించాలన్నారు. నామినేషన్ ప్రక్రియ నుంచి అభ్యర్థులపై వ్యయ పరిశీలకులు నిఘా పెట్టాలన్నారు. నవంబర్ మూడో తేదీన ఎన్నికలు జరిగే వరకు బృందాలన్నీ విస్తృతంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలన్నారు. అనుమతులు లేకుండా అభ్యర్థులు ప్రచారాలు చేస్తుంటే తక్షణమే వీడియో సర్వేలెన్స్ ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి



తీసుకురావాలన్నారు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభం నుంచి సజావుగా సాగాలంటే అన్ని బృందాలు సమష్టిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ విజయలక్ష్మి, బాపట్ల ఆర్డీఓ హరికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉంటాం

**బాపట్ల :**
పోలీస్ ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తామని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ వివిధ కారణాలతో మరణించిన పోలీస్ ఉద్యోగుల కుటుంబ సభ్యులతో సోమవారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలోని సమావేశ హాలులో పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై, పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యుల వ్యక్తిగత సమస్యలు, ప్రభుత్వం నుంచి ఇంకా అందాల్సిన బకాయిలు, ఇతర సంక్షేమ ప్రయోజనాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి



కుటుంబ సభ్యుడితో ప్రత్యేకంగా మాట్లాడి ప్రభుత్వం నుంచి అందాల్సిన భద్రత, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, చేయూత, విడో ఫండ్, కార్పస్ ఫండ్, అడిషనల్ కార్పస్ ఫండ్, గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తదితర ఆర్థిక ప్రయోజనాలు సకాలంలో అందాయా లేదా అని ఆరా తీశారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న బెనిఫిట్స్‌కు సంబంధించిన వివరాలు, వాటి ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కార్యాలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్‌ను త్వరితగతిన అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీస్ సిబ్బంది త్యాగాలు మరువలేనివని పేర్కొన్నారు. నక్సలిజం, ఉగ్రవాదం, ఫ్యాక్షనిజం, రౌడీయిజం వంటి సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ ఎంతోమంది పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకునేందుకు ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అందులో భాగంగా విధి నిర్వహణలో మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులను కలిసి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఆర్థిక ప్రయోజనాలు, ఇతర బెనిఫిట్స్ త్వరగా అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ఎస్పీ గారు హామీ ఇచ్చారు. శాఖాపరమైన సమస్యలతో పాటు ఇతర సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని, వాటిపై విచారణ జరిపి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నిరంతరం విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు కృషి చేస్తున్నారని తెలిపారు. సాధారణ ప్రజలు వారాంతాల్లో, పండుగ రోజుల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతుంటే, పోలీస్ అధికారులు, సిబ్బంది మాత్రం ప్రజలు ప్రశాంతంగా పండుగలు జరుపుకునేలా బందోబస్తు విధులు నిర్వహిస్తుంటారని పేర్కొన్నారు. ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటారని తెలిపారు. మృతి చెందిన పోలీస్ ఉద్యోగుల కుటుంబాలకు బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సంక్షేమం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని పునరుద్ఘాటించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే నేరుగా తనను సంప్రదించాలని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసరావు, వెల్ఫేర్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్, పే సెక్షన్ సూపరింటెండెంట్ బి. రాధ, జిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ విభాగాల సిబ్బంది, మృతి చెందిన పోలీస్ ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ నిధికి విరాళాలు ఇవ్వటం అభినందనీయం..

**కర్లపాలెం**
రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ నిధికి విరాళాలు అందజేయడం అభినందనీయమని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ కర్లపాలెం మండల అధ్యక్షులు, తాసిల్దార్ డి రవీంద్ర కుమార్ చెప్పారు.
రెడ్ క్రాస్ సంస్థ చేస్తున్న సేవలకు స్పందించి మండల రెడ్ క్రాస్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ యారం చిన్నబ్బాయి రూ.10 వేలు , చింతయపాలెంకి చెందిన దోప్పలపూడి చిన్న శ్రీనివాసరావు రూ. 5 వేలు విరాళంగా ఇచ్చారు. రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ నిధికి విరాళాలు ఇచ్చిన వారికి తహసిల్దార్ రవీంద్ర కుమార్ మెమెంటు అందజేసి సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ కర్లపాలెం మండల చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు మాట్లాడుతూ రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ జీవిత సభ్యత్వం రూ. 1100 మాత్రమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్



క్రాస్ మండల వైస్ చైర్మన్ తూను గుంట్ల లలిత బాబు, కోశాధికారి ఎం పరమానంద కుమార్, బి.జీవన్ జ్యోతి, పి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సీఐ, ఎస్ ఐలను అరెస్టు చేసి.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్, కట్కూరి మల్లేష్ డిమాండ్**

**కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పొత్తూరి శేఖర్, రాతిపల్లి సంపత్‌లకు పరామర్శ**

పెద్దపల్లి :



ఏక్ ధం న్యూస్ జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సీఐ, ఎస్ ఐలను వెంటనే అరెస్టు చేసి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్, కట్కూరి మల్లేష్ డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై పోలీసుల దాడి ఘటనను తీవ్రంగా పరిగణించాలన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఏక్ ధం న్యూస్ ఎడిటర్ పొత్తూరి శేఖర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో రాతిపల్లి సంపత్‌లను శుక్రవారం పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

2026 అక్టోబర్ 12న రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో శేఖర్ డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ స్టేడియంలో ఉండగా, ఓ కారులో వచ్చిన ఎస్ ఐ సిహెచ్.శ్రీకాంత్, సివిల్ డ్రెస్‌లో ఉన్న మరో ముగ్గురు వ్యక్తులు బలవంతంగా కారులోకి ఎక్కించుకొని తీసుకెళ్లారని, అక్కడే ఉన్న ఓ వ్యక్తి ఈ సంఘటనను మొబైల్‌లో వీడియో తీసే ప్రయత్నం చేస్తుండగా అతని ఫోన్‌ను సైతం లాక్కున్నారని, తమ మీదే వార్తలు రాస్తావా అంటూ ఎస్ ఐ శ్రీకాంత్‌తోపాటు కారులో ఉన్న మరో ముగ్గురు వ్యక్తులు కులం పేరుతో దూషిస్తూ తీవ్రంగా కొట్టారని, అనంతరం వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని బాధితులు తెలిపినట్లు వారు పేర్కొన్నారు.

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చే జర్నలిస్టులపై దాడులు జరగడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలపై అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, వాస్తవాల ఆధారంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సీఐ, ఎస్ ఐలను అరెస్టు చేసి, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, బాధితులకు న్యాయం చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీరితోపాటు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాదాసి స్వామి, వివిధ సంఘాల నాయకులు సంకే రామ్మూర్తి, గసికంటి కుమార్ తదితరులున్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి: బీవోఐ మేనేజర్ బానోత్ ప్రవీణ్ వర్మ

**పెద్దపల్లి :**



డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్ల మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీవోఐ) పెద్దపల్లి శాఖ మేనేజర్ బానోత్ ప్రవీణ్ వర్మ సూచించారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బానోత్ ప్రవీణ్ వర్మ మాట్లాడుతూ బ్యాంకింగ్ లావాదేవీల సమయంలో అప్రమత్తత పాటించాలని, సైబర్ నేరగాళ్ల వలలో పడి ఆర్థికంగా నష్టపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, డెబిట్, క్రెడిట్ కార్డు నంబర్లు, ఏటీఎం పిన్, ఓటీపీ వంటి రహస్య సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని స్పష్టం చేశారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు, వాట్సాప్ సందేశాలు, అనుమానాస్పద లింకులు, యూపీఐ పేమెంట్ రిక్వెస్టుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎలాంటి ధ్రువీకరణ లేకుండా లింకులను క్లిక్ చేయడం, అనుమానాస్పద లావాదేవీలకు స్పందించడం వల్ల మోసాలకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే బాధితులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అవసరమైతే సంబంధిత బ్యాంకును కూడా వెంటనే సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సులో పలువురు బ్యాంకు ఖాతాదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో దసరా రోజున రావణ దహన కార్యక్రమం..

**ఘనంగా బతుకమ్మ ఏర్పాట్లు..**

**పెద్దపల్లి :**



దసరా ఉత్సవాలను పురస్కరించుకొని పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే రామ్‌లీలా (రావణ దహనం) ఏర్పాట్లను మరియు పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట వద్ద బతుకమ్మ ఏర్పాట్లను స్థానిక ప్రజాప్రతినిధులతో, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించి దసరా రోజున జరిగే రావణ దహన కార్యక్రమానికి ప్రజలందరూ హాజరు కావాలని కోరిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం పెద్దపల్లి పట్టణ శివారులో (నిమ్మనపల్లి – నిట్టూరు రోడ్డు) పెద్దపల్లి రైతులకు మరియు ఎల్లమ్మ గుండమ్మ చెరువు లోకి వెళ్ళే కాలువ తూమును స్థానిక నాయకులతో కలిసి గౌరవ ప్రభుత్వ విప్ విజయరమణ రావు గారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు మరియు సింగిల్ విండో చైర్మన్ మరియు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## NHM ఉద్యోగులకు డాక్టర్ దాసరి మమతా రెడ్డి సంఘీభావం

**పెద్దపల్లి :**



జాతీయ ఆరోగ్య మిషన్ (చీఎవీ) ఉద్యోగులు తమ న్యాయమైన హక్కులు, సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి లిమమతా రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా చీఎవీ ఉద్యోగుల సేవలను ఆమె గుర్తుచేస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఉద్యోగుల సమస్యలను సంబంధిత అధికారులు, ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, వారి హక్కులకు భంగం కలగకుండా చూడాలని డాక్టర్ దాసరి మమతా రెడ్డి గారు సూచించారు. చీఎవీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లకు తమ సంఘీభావం ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె తెలిపారు. వారి వెంట పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్,తీంజ కో ఆర్డినేటర్ కొయ్యడ సతీష్ గౌడ్, పూదరి చంద్రశేఖర్, బాలసాని శ్రీనివాస్, అడ్వకేట్ శ్యాంబాబు, గడ్డం శ్యామ్, శ్రీనివాస్ జక్కుల శ్రీకాంత్ ఉన్నారు..

# పెద్దపల్లి జోన్ పోలీసు సిబ్బందికి నూతన చట్టాలు, సాంకేతిక పరిజ్ఞానంపై ఒక రోజు శిక్షణ

**నేర పరిశోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలి.**

**ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ,**

**పారదర్శకంగా విధులు నిర్వహించాలి: పెద్దపల్లి డీసీపీ బి. రాం రెడ్డి**

**రామగుండం :**



రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు,పెద్దపల్లి జోన్ డీసీపీ భుక్య రాం రెడ్డి,ఐపీఎస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జోన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి బసంత్‌నగర్‌లోని అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారం సమావేశ మందిరంలో శనివారం ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నేర పరిశోధనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం,నూతన నేర చట్టాలు, నేరాలు--నేరస్తుల గుర్తింపు వ్యవస్థ, సమగ్ర నేర న్యాయ వ్యవస్థ, పోలీసు విభాగాల వారీగా విధులు, ఫిర్యాదుల నిర్వహణ, వ-ఖీ×=, వ-ాబఎఎశీఅం, వ-జష్ఘుతీస్త్రవంష్త్రవవ్ దాఖలు తదితర అంశాలపై పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించారు.

అదేవిధంగా ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, ఫిర్యాదులను సమర్థవంతంగా పరిష్కరించడం, అందుబాటులో ఉన్న సాంకేతిక వ్యవస్థలను సక్రమంగా వినియోగించడం, విధుల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు.

ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు,నూతన చట్టాలు మరియు సాంకేతిక వ్యవస్థలపై పూర్తి అవగాహనతో విధులు నిర్వహించేలా పోలీసు సిబ్బందిని తీర్చిదిద్దడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పెద్దపల్లి డీసీపీ బి. రాం రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, వివిధ సర్కిళ్ల పోలీసు ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, స్టేషన్ రైటర్లు, రిసెప్షన్ కానిస్టేబుళ్లు, కోర్టు కానిస్టేబుళ్లు, సీసీటీఎన్ఎస్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

**ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిశీలించాలి**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల్లో అసలు ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**

పెద్దపల్లి :

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

శనివారం ఎస్ఐఆర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఫారం–6, ఫారం–7, ఫారం–8 దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న విచారణలను పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి, తదుపరి చర్యలను సకాలంలో చేపట్టాలని తెలిపారు.

ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు. ఓటర్ల అర్హతలను నిర్ధారించే సమయంలో సంబంధిత పత్రాలను జాగ్రత్తగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూడాలని ఆదేశించారు.

ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు, అనర్హుల నమోదు, ద్వంద్వ నమోదులు లేకుండా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పరిధిలోని దరఖాస్తులు, ఓటర్ల వివరాలకు సంబంధించిన రికార్డులను భౌతిక పత్రాల రూపంలో సక్రమంగా నిర్వహించి, భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరచాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, దరఖాస్తుదారుల అసలు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను తనిఖీ చేసి అర్హతలను నిర్ధారించాలని సూచించారు. నకిలీ, తప్పుడు, ద్వంద్వ దరఖాస్తులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న ఫారం–6, ఫారం–7, ఫారం–8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నోటీసుల జారీ, విచారణ, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితాలో తప్పులు, ద్వంద్వ నమోదులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దరఖాస్తులకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఎలక్షన్ పర్యవేక్షకులు విజయ్ , సంబంధిత ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# పట్టణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**జహీరాబాద్ ఎమ్మార్వో దశరథ్**



**జహీరాబాద్**

పట్టణ ప్రజలకు ఎమ్మార్వో దశరథ్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. విజయ దశమిని ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి దసరా ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతిసౌభాగ్యాలు నింపాలని కోరుకున్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖిజర్ యాఫై**

**నియోజకవర్గ ప్రజలకు విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు**



ప్రజా వారధి /జహీరాబాద్

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా పర్వదినం అని, రావణుని ధర్మ యుద్ధంలో రాముడు ఓడించిన సందర్భంగా విజయదశమి అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ప్రముఖ సామజిక సేవకులు ఖిజర్ యాఫై అన్నారు. అత్యంత పెద్ద పర్వదినం అయినా విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పడి పంటలతో కళకళలాడాలని, వ్యాపార వర్గాలు అధిక లాభాలు గడించి లాభాలా బాట పట్టాలని కాంక్షిస్తూ నియోజకవర్గ ప్రజలకు ఖిజర్ యాఫై విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు

# దసరా పండుగకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

**-జడ్పీ కంప్యూటర్ ఆపరేటర్‌ను సస్పెండ్ చేయాలి.. ఏఐటీయూసీ డిమాండ్**

**-మూడు నెలల వేతనాల కోసం కలెక్టరేట్ ఎదుట ధర్నా**





**వనపర్తి :**

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, జీతాల చెల్లింపులో జాప్యానికి కారణమైన జడ్పీ కంప్యూటర్ ఆపరేటర్ రాఘవను సస్పెండ్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. మోష, సహాయ కార్యదర్శి కె. శ్రీరామ్ డిమాండ్ చేశారు. దసరా పండుగ వేళ వేతనాలు అందక స్వీపర్లు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్వీపర్ల పెండింగ్ వేతనాలను చెల్లించాలని కోరుతూ సోమ వారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ వినోద్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

# శ్రీవెంకటేశ్వర బోర్‌వెల్స్ ఏజెన్సీని ప్రారంభించిన బీఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**గాజులరామారం :**

గాజులరామారం డివిజన్ పరిధిలోని ఉషోదయ కాలనీలో నవీన్ ఆధ్వర్యం లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్ ఏజెన్సీని బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఏజెన్సీని ప్రారంభించి నిర్వాహకుడు నవీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.నూతనంగా ప్రారంభించిన సంస్థ అభివృద్ధి సాధించి,వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. స్థానికంగా నూతన వ్యాపార సంస్థల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.

# మహిషాసుర మర్ధిని అవతారంలో కనకదుర్గమ్మ దర్శనం

**-కనకదుర్గ మాత ఆలయంలో పూర్ణాహుతి హోమం..**

**భక్తులకు మహా అన్నప్రసాద వితరణ**





**నిజాంపేట్ :**

నిజాంపేట్‌లోని శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ మాత దేవాలయంలో దసరా శరన్న వరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నవమి సందర్భంగా అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు పూర్ణాహుతి హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు కొలను తేజశ్రీ శ్రీనివాస్ రెడ్డి, కొలను శ్రీనివాస్ రెడ్డి, కొలను నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దాతలు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణలో ఇబ్బందులు తలెత్తకూడదు



**బాపట్ల :**

జిల్లాలో పురపాలక సంఘ ఎన్నికల సందర్భంగా అభ్యర్థుల నామినేషన్ ఫారాల స్వీకరణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి లవన్న తెలిపారు. శు క్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో ఎన్నికల అధికారులతో వీక్షణ సమావేశం ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి లవన్న మాట్లాడుతూ, ఎన్నికల నియమావళి నిబంధనలను ప్రతి ఎన్నికల అధికారులు క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకొని విధులు నిర్వర్తించాలని ఆయన తెలిపారు. పురపాలక సంఘ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఈరోజు అనగా 16వ తేదీ నుండి 18వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రక్రియలో ఎన్నికల అధికారులు నిర్వహించవలసిన విధులను ఎన్నికల నియమావళి లోని నియమ నిబంధనలను విభాగాల వారీగా ఎన్నికల అధికారులకు తెలియజేశారు. నామినేషన్ల స్వీకరణ కు ఏర్పాటుచేసిన కార్యాలయాలలో గడియారాలు అన్ని ఒకే సమయం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల నిబంధనల మేరకు అభ్యర్థి నుండి అన్ని దరఖాస్తులు ఉన్నాయా, లేవా అని చూసుకొని ఏమైనా దరఖాస్తులు లేనియెడల వాటిని వారికి లిఖితపూర్వకంగా తెలియజేయాలని, వాటిని నామినేషన్ల చివరి తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోపు తీసుకువచ్చి ఇవ్వాలని తెలియజేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణ కార్యాలయంలో అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నియమ నిబంధనలను తెలుసుకున్నట్లయితే ఎన్నికల విధులను ధైర్యంగా నిర్వహించవచ్చని ఆయన తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి విజయలక్ష్మి, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి హరికుమార్, వీక్షణ సమావేశం ద్వారా చీరాల, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారులు, పురపాలక సంఘ కమిషనర్లు, ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చీరాల అభివృద్ధికి కూటమి విజయం కీలకం





**చీరాల :**

చీరాల అభివృద్ధికి కూటమి పార్టీల విజయం కీలకమని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అభిప్రాయపడ్డారు. సోమవారం చీరాల పట్టణంలోని 40, 41 వార్డుల నందు సీతారామాలయం నందు దుర్గమ్మ అమ్మవారికి పూజలు చేసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. చీరాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎటువంటి రాజకీయ రగడలు లేని ప్రశాంతమైన సుందరమైన పట్టణంగా రూపుదిద్దుకోవాలన్న కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని సూచించారు. మున్సిపాలిటీలతో పాటు చైర్మన్ పీఠాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి హనీ స్పందన, కౌన్సిలర్ అభ్యర్థులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

**-వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్**







**ఉప్పల్ :**

బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో ఆటపాటలతో సందడి చేశారు. బ్యాంక్ కాలనీలో నిర్వహించిన వేడుకల్లో మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు, కాలనీ ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో విజయదశమి వేడుకలు

**-ఆర్యవైశ్య కుటుంబ సభ్యులంతా పాల్గొనాలి..ఆలయ కమిటీ**

**నిజాంపేట్ :**

నిజాంపేట్‌లోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఆల య కమిటీ ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కుటుంబ సభ్యులందరూ అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని, అమ్మవా రి కృపకు పాత్రులు కావాలని ఆలయ చైర్మన్ బొచ్చు గంగాధర్ గుప్తా, ఉపాధ్యక్షుడు ముక్కు దేవేందర్ గుప్తా కోరారు. ఈ నెల 20వ తేదీ మంగళవారం విజయ దశమి సందర్భంగా ఉదయం 10 గంటలకు అమ్మవారికి అభిషేకం, అలం కరణ,ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటలకు శమీ పూజ అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు.

# తోటకూర వజ్రేష్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి



**మేడ్చల్ :**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

Owned By : PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121, TIRUPATIDistrict,, A.P, Editor At : PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121,TIRUPATIDistrict,, A.P,
Published: PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121,TIRUPATIDistrict, A.P, Mobil No: 8309210219, Printed By :PHANITHA RAMGRAPHICS & PRINTERS, KAVALI-524201, Nellore District, A.P, Mobile: 9441960993